**Survey/surveillance of cassava mealybug in Peddapuram, Andhra Pradesh.**

# పిండి నల్లి, ఎర్ర నల్లిపై శాస్త్రవేత్తల సర్వే



**సింగంపల్లిలో రైతులకు ఎర్రనల్లి గురించి అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సంపత్‌కుమార్**

రంగంపేట, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): సింగంపల్లి గ్రామంలో కర్రపెండలం తోటలో పిండి నల్లి గురించి ఐకార్, బెంగళూరు శాస్త్రవేత్త ఎం.సంపత్‌కుమార్, హెచ్‌ఆర్‌ఎస్ పెద్దాపురం శాస్త్రవేత్త పి.సునీత గురువారం సర్వే చేశారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఫెనాకోకస్ మనిహోతి అనే పిండినల్లి రకం మన ప్రాంతంలో లేదని, కాని తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఈ రకమైన పిండినల్లి సమస్య అధికంగా ఉండటంతో రైతులు విత్తనానికి వాడే కర్రని (స్టెమ్‌కటింగ్) తీసుకునేటప్పుడు జాగ్రత్తలు వహించాలని ఆయన సూచించారు. పి.సునీత మాట్లాడుతూ ఎర్రనల్లి సమస్య మన ప్రాంతాల్లో ఉందని, దాని నివారణకు లీటరు నీటిలో స్పైరోమెసిఫెన్ 0.6ఎంఎల్ మందును కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈసర్వేలో ఉద్యానవనాధికారి కె.దివ్యశ్రీ, హెచ్‌ఈవో అరవింద్, వీహెచ్‌ఎ రామకృష్ణ, గ్రామ రైతులు వేగిశెట్టి వెంకటరత్నం, గుడాల దుర్గాప్రసాద్, యానాల సూరిబాబు పాల్గొన్నారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు

# ఉద్యాన పంటలు పరిశీలన



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 19:** మండల పరిధిలోని పెద్దాపురం, కట్టమూరు, రాయభూపాలపట్నం, కొండపల్లి, వాలుతిమ్మాపురం గ్రామాల్లో సాగులో ఉన్న కర్ర పెండలం పంటలను శాస్త్రవేత్తల బృందం గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కర్ర పెండలం తోటల్లో పిండినల్లి, ఎర్రనల్లి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. సంపత్ కుమార్, డాక్టర్ పి. సునీత, మండల ఉద్యాన శాఖాధికారిణి నూనె సుజాత, ఉద్యాన సహాయకులు ఎం. చిలకమ్మ, సత్య, చంద్రరావు, మల్లిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

epaperpenpower.in
20 Dec 2024 - Page 6

# కర్రపెండలానికి ఎర్రనల్లి బెడద

మీ కోసం

**రంగంపేట:** మెట్ట మండలాలైన రంగంపేట, పెద్దాపురం, గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో సాగవుతున్న కర్రపెండలం పంటను ఎర్రనల్లి సోకి పంటకు నష్టం వాటిల్లేలా చేస్తుంది. ఆకుల్లోని రసం పీలుస్తుందని, మొక్కలు జీవనం కోల్పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**నివారణ:** దీని నివారణకు స్పిరోమిసిఫెన్ మందుని లీటరు నీటికి 0.6మి.లీ.లు చొప్పున పిచికారీ చేస్తే ఎర్రనల్లి ఉద్ధృతిని అరికట్టవచ్చని బెంగళూరు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.సంపత్‌కుమార్, పెద్దాపురం హెచ్ఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.సునీత తెలిపారు.



కర్రపెండలం ఆకులను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

8:42
You
Just now

సాక్షి

# పిండినల్లి నివారణపై అప్రమత్తం

## సీనియర్ శాస్త్రవేత్త సునీత



**రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సునీత**

**పెద్దాపురం:** కర్ర పెండలం సాగులో రైతులు పిండినల్లి నివారణపై అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన శాఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.సునీత అన్నారు. మండలంలోని కొండపల్లి, ఆర్‌బీ పట్నం, కట్టమూరు గ్రామాల్లో పిండినల్లి నివారణపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖాధికారి ఎస్.సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాస్త్రవేత్తలు సునీత, ఎం.సంపత్‌కుమార్ మాట్లాడుతూ పిండినల్లి రకం మన ప్రాంతంలో లేదని, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మాత్రం నల్లి సమస్య అధికంగా ఉందన్నారు. ఎర్ర నల్లి సమస్య మన ప్రాంతంలో ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు ఎం.చిలకమ్మ, సత్య, చంద్రరావు, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# రంగంపేట, రాజానగరంలో శాస్త్రవేత్తల క్షేత్ర పర్యటన

సింగంపల్లి (రంగంపేట): రంగంపేట మండలం సింగంపల్లిలోని కర్రపెండలం తోటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. సోకే తెగుళ్ల కోసం ఆకులు, కాండాలను బెంగుళూరుకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త యం. సంపత్‌కుమార్, పెద్దాపురం శాస్త్రవేత్త పి. సునీత పరిశీలించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పిండినల్లి సోకి రైతులు నష్టపోతున్నారని, స్థానికంగా ఎర్రనల్లి ఉందని గుర్తించామన్నారు. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఉద్యాన అధికారిణి కె. [illegible]శ్రీ పాల్గొన్నారు.



సింగంపల్లిలో పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**రాజానగరం:** ప్రస్తుతం రబీ వరిపంటకు తూర్పుగోదావరి జిల్లాలో రైతులు విత్తనాలు వేసుకుని.. ముమ్మరంగా నారుమడులు పెంచుకునే పనుల్లో నిమగ్నమయ్యారని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. చల్లా వెంకటనరసింహరావు తెలిపారు. మండలంలోని నరేంద్రపురం, దోసకాయలపల్లి, దివాన్‌చెరువు గ్రామాలను గురువారం ఆయన సందర్శించి వరిలో చీడపీడలను గుర్తించి రైతులకు పలు సూచనలు చేశారు. ఏఓ షేక్ ఇమ్మామీఖాసిం తదితరులు పాల్గొన్నారు.